అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 24 మే 2024 పేజీలు : 04

# సాధారణ ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని విధాలా సన్నద్ధం

## - ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపడుతున్నాం - వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి

డాక్టర్ వినోద్‌కుమార్



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

అనంతపురం కలెక్టరేట్, మే 23 ప్రభాతవార్త

ఏపి సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి గురువారం సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, తదితరులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సిఇఓ వైఖోమ్‌నిదియాదేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా వున్నామని పేర్కొన్నారు.

ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపడుతున్నామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్‌కు అనంతపురం జెఎన్‌టియులోని మెయిన్ బిల్డింగ్, అడ్మినిస్ట్రేటీవ్ బిల్డింగ్, ఈసిఈ డిపార్ట్‌మెంట్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని, ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో బార్యకేడింగ్ చేపట్టామని, జెఎన్‌టియులో అభ్యర్థుల కోసం క్యాండిడేట్, ఎలక్షన్ ఏజెంట్ రూమ్‌ని ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ కోసం తాగునీరు. భోజనం, తదితర అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపా రు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల వద్ద సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలె ట్ కౌంటింగ్, కౌంటింగ్ కోసం అడిషనల్ ఏఆర్‌ఓలు, కౌంటింగ్ సూపర్‌వై జర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగింద న్నారు. వారికి త్వరలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాల సన్నద్ధంగా వుంటూ పకడ్బంధీ ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, కరుణకుమారి, వి.శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, జి.వెంకటేష్, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్‌రెడ్డి, ఈఆర్ఓ శిరీష, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరి ంటెండెంట్ రవికుమార్, నోడల్ అధికారులు గురుస్వామిశెట్టి, రఘునాథరెడ్డి, బసవరాజు, ప్రభాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు అమలు పరిచిన పోలీసులు

## - 8 మందికి నోటీసులు అందజేసి.. జిల్లా హద్దులు దాటించిన పోలీసులు

అనంతపురం, మే 23 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా బహిష్కరణ ఉత్తర్వులను పోలీసులు అమలు పరిచారు. బహిష్కరణకు గురైన 8 మందికి నోటీసులు అందజేసి జిల్లా హద్దులు దాటించారు. మట్కాతో పదేపదే సంబంధాలు కొనసాగిస్తున్న నలుగుర్ని.. ఇతర రాష్ట్రాల మద్యంకు సంబంధించిన కేసుల్లో నింధజతులు ఇద్దర్ని ప్రజల్ని భయాందోళనలకు గురి చేస్తున్న మరో ఇద్దర్ని మొత్తం 08 మందిని జిల్లా ఎస్పీ గౌతమిశాలి ప్రతిపాదనల మేరకు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఎనిమిది మందిలో ముగ్గురికి ఈ ఏడాది జులై 15 వరకు మిగతా ఐదుగురికి మూన్నెళ్లపాటు జిల్లా బహిష్కరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు అమలులో భాగంగా ఆయా పోలీసులు నోటీసులు అందజేసి జిల్లా దాటించారు. బహిష్కరణకు గురైన వారిని గమనిస్తే.. గడిమాబు అలియాజ్ గాడి మాబు అలియాజ్ సిమాబు (63), మట్కా, శాంతినగర్, (గుంతకల్లు), కడపల వెంకటరాముడు అలియాస్ వెంకటరమణ అలియాస్ కోడి వెంకటరాముడు (37) మట్కా, రాణినగర్, అనంతపురం), దూదేకుల అబ్దుల్ అలియాజ్ అబ్దుల్లా(55) మట్కా, మెయిన్ రోడ్డు, గార్లదిన్నె మండల కేంద్రం) పికారి భగవాన్ అలియాజ్ పిరికి భగవాన్ (53) ఎన్‌డిపిఎల్, బుడ్డప్ప నగర్,(అనం తపురం), అంకె నారాయణ అలియాజ్ అంకె నారాయణస్వామి (36), ఎన్‌డిపిఎల్, గంగవరం గ్రామం, బెలుగుప్ప), చాకల చలపతి అలియాజ్ మీసాల చలపతి (60) మట్కా, తారకరామాపురం కొట్టాల, వేణుగోపాల్ నగర్, అనంతపురం), ఎరికల ముత్యాలన్న అలియాజ్ ముత్యాలు అలియాజ్ ముత్యాలప్ప అలియాస్ జోల్లోడు (32) గుండా, గుండ్లపల్లి కాలనీ కంబదూరు మండల కేంద్రం), ఎరికల శేఖర్ అలియాజ్ ఎరుకుల రాజశేఖర్ అలియాజ్ గుండబండ (27)గుండా, కంబదూరు మండల కేంద్రం.

# కౌంటింగ్ రోజున.. తర్వాత కూడా ప్రశాంతత లోపించకుండా అందరూ సహకరించండి - అనంతపురం డిఎస్పీ టివివి ప్రతాప్ విజ్ఞప్తి





నగరంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

అనంతపురం, మే 23 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ఎస్పీ ఆదేశాలతో అనంతపురం త్రీ టౌన్ పరిధిలో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రధాన రహదారులు, కూడళ్లతో పాటు సమస్యాత్మక ప్రాంతాలలో కొనసాగించారు. ఏవైనా సమస్యలుంటే ఆయా స్థానిక పోలీసుల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని పిలుపు నిచ్చారు. గొడవలు అల్లర్లు జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకో వద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాల్సిం దేనన్నారు. ఈ ర్యాలీ జిల్లా కేంద్రం మూడవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని నాల్గవ రోడ్డు, ఐదవ రోడ్డు, ఆరవ రోడ్డు, ఎంజిపెట్రోల్ బంకు సమీపంలోని సర్వీస్ రోడ్డు, నడిమివంకల మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగి ంది. ఈ కార్యక్రమంలో అనంతపురం డిఎస్పీ టివివి.ప్రతాప్, నగర సిఐలు రెడ్డప్ప, ప్రతాప్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఎస్సై గో పాలుడు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, సిఆర్‌పిఎఫ్ పోలీస్ బలగాలు, నగర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయిసన్నిధిలో బుద్ధపూర్ణిమ వేడుకలు



బౌద్ధ సాంప్రదాయ నృత్యం చేస్తున్న బౌద్ధమత సభ్యులు



మంత్రని సత్కరిస్తున్న మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్

పుట్టపర్తి రూరల్ మే 23 ప్రభాతవార్త

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో బుద్ధపూర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీసత్యసాయి గ్లోబల్ కౌన్సిల్‌లోని జోన్ 4 కు చెందిన సింగపూర్, మలేషియా, ఇండోనేషియా, జపాన్, తైవాన్, బ్రూనై, లావోస్, శ్రీ లంక, నేపాల్ కు చెందిన 200 మందికి పైగా భక్తులు బుద్ధపూ ర్ణిమను జరుపుకొవడానికి పుట్టపర్తికి విచ్చే శారు.

ఈ సందర్భంగా సాయికుల్వంత్ సభామండపంలోకి బుద్ధుని విగ్రహాన్ని బౌద్ధమత గురువులతో పాటు ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ ఊరేగింపుగా తీసుకొని విచ్చి అభిషేకం నిర్వహి ంచారు. అనంతరం వాష్‌దేవ్ ఖిలానీ మత గురువు ప్రసంగిస్తూ బుద్ధ భగవా నుడు చెప్పిన ఉత్తరో భిక్షు, భావోద్వేగ, సమతుల్యతను ఎలా నిర్ధారిస్తుందో వివరించారు. ఈ వేడుకలను విచ్చేసిన రాష్ట్రమంత్రి, ఆర్థిక సేవల శాఖ, డాక్టర్ భగవత్ కిషన్‌రావ్ కరాద్‌ను ట్రస్టు వర్గాలు ఘనంగా సత్కరించారు. తిరిగి సాయంత్రం హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన బౌద్ధ మత సభ్యులు వారి సాంప్రదాయ నృత్యరూపకాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం ట్రస్టు వర్గాలు వారికి ప్రసాదాలను అందజేశారు. ఈ వేడుకలలో జోనల్ ప్రెసిడెంట్ సంజయ్ అగర్వాల్ తో పాటు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా బందోబస్తు సిద్ధం చేయండి

## - జిల్లా ఎస్పీ గౌతమిశాలి - శింగనమల పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ - గ్రామాల్లో మింసకు తావులేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోండి



పోలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ



ఎస్ఐకి సూచనలు, సలహాలు అందిస్తున్న ఎస్పీ గౌతమిశాలి

.శింగనమల, మే 23 ప్రభాతవార్త

కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ గౌతమి శాలిని ఆదేశించారు. శింగనమల, బుక్కరాయసముద్రం పోలీస్‌స్టేషన్లను ఎస్పీ గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సమస్యాత్మకగ్రామాలు, అక్కడి తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ఇంకా ఎవరైనా బైండోవర్ చేయాల్సి ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. క్రిటికల్ గ్రామాలను తరుచూ సందర్శించి సమస్యలు ఉత్పన్నం కాకుండా, గ్రామాల్లో ప్రశాంతత లోపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫుట్ పెట్రోలింగ్‌లు, గ్రామసభలు, కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికల కౌంటింగ్, ఆ తర్వాత కూడా గ్రామాల్లో హింసకు తావులేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. బుక్కరాయసముద్రం సిఐ వెంకటేశులు, శింగనమల ఎస్సై చంద్రశేఖర్, పోలీస్‌స్టేషన్ తనిఖీల్లో పాల్గొన్నారు.

# రచ్చచేసి..మచ్చ తెచ్చి

## ః పోలీసు శాఖలో వెలుగుచూస్తున్న అడ్డగోలు వ్యవహారాలు

## ః వివాదాస్పదంగా మారిన కొందరు అధికారుల తీరు



క్షేత్రస్థాయి విధుల్లో తలమునకలైన పోలీసు సిబ్బంది

తాడిపత్రి, మే 23, ప్రభాతవార్తః తాడిపత్రి పోలీసు సబ్‌డివిజన్‌లో కొందరు అధికారుల వైఖరి వివాదాస్పదంగా మారుతోంది. ఇక్కడి అధికారుల వ్యవహా రశైలిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరి అడ్డగోలు వ్యవహారాలు పోలీసు శాఖ ప్రతిష్ఠకు మచ్చతెచ్చేలా ఉంటున్నాయనే వాదనలు వినిపిస్తున్నా యి. ఏళ్ల తరబడి తిష్టవేసుకొని కూర్చున్న కొందరు పోలీసు సిబ్బందికి విధుల మీద కంటే అప్పనంగా వచ్చే ఆమ్యామ్యాల మీదనే మక్కువ ఎక్కువనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలో నిత్యం సమస్యాత్మకంగా మారిన ఆ పోలిస్ స్టేషన్‌లో పంపకాలకు సంబంధించి ఇటీవల తలెత్తిన పేచీ సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఓ వైపు తాడిపత్రి సబ్ డివిజన్‌పై అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంటే మరో వైపు డబ్బు పంచాయతీలో సిబ్బంది అసంతృప్తి తారాస్థాయికి చేరుకుందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సందర్భంగా ఆ స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల కంటే నాయకుల నుంచి వచ్చే 'రాబడి' పైనే అధికారులు ఎక్కువగా దృష్టిసారించారని, వారి జేబులు నింపుకొని తమదాకా వచ్చే సరికి ఆ సొమ్మును అట్టే అట్టిపెట్టుకున్నారనే గుసగుసలు సిబ్బందిలో ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఓ సబ్ డివిజన్ స్థాయి అధికారికి రెండు ప్రధాన పార్టీల తరపున రూ. అరకోటికి పైగా అందినట్లు, ఆ స్టేషన్ అధికారికి రూ. 30 లక్షల వరకు ముట్టిందని, ఇదే అధికారి ఇటీవల పార్టీ ఫిరాయించిన ఓ నాయకునితో సిబ్బంది భోజనాల పేరు చెప్పి మరో రూ. 5 లక్షలు స్వీకరించాడనే ఆరోపణలు వెల్ల వెత్తుతున్నాయి. అంతేగాక ఇదే అధికారి తనకు అల్లర్లలో తీవ్ర గాయమైందని అధికార పార్టీకి చెందిన నాయకులతో మరో రూ. 3 లక్షలు అదనంగా నొక్కినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సూర్యముని ఇంటి వద్ద గొడవ జరిగే పరిస్థితులు ఉన్నాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోమని సంఘటనా స్థలం నుంచే పట్టణానికి చెందిన ఓ జాతీయ పార్టీ అభ్యర్థి మూడు సార్లు సదరు ఎస్‌హెచ్‌వోకు ఫోన్ చేసినా వెంటనే స్పందించలేదని, సకాలంలో స్పందించి ఉంటే అల్లర్లకు అవకాశం లేకుండా ఉండేదనే చర్చ పట్టణంలో నడుస్తోంది. సదరు స్టేషన్ ఖర్చులకు, సిబ్బందికని రెండు ప్రధాన పార్టీలు ఇచ్చిన రూ. 30 లక్షల సొమ్మును 10 రోజులైనా సిబ్బందికి ఇవ్వకుండా ఓ హెడ్ కానిస్టేబుల్ వద్ద ఉంచుకోవడంపై రచ్చ నడుస్తోంది. సుదీర్ఘ కాలం పాటు తిష్టవేసిన ఈ హెడ్ కానిస్టేబులే డబ్బు లావాదేవీలు ఎక్కువగా సాగిస్తున్నట్లు ఎన్నికల ఖర్చులకు అందిన ఆమ్యా మ్యాలో ఇప్పుడు రూ. 15 లక్షలే ఉన్నాయని సిబ్బంది నోరు నొక్కేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇటీవల జరిగిన అల్లర్ల విషయంలో రక్షణగా వచ్చిన భద్రతా దళాల సిబ్బంది భోజనం విషయంలో ఇబ్బంది పడుతున్న విషయం పత్రికల్లో రావడంతో అంత సొమ్ము తీసుకున్నారు కదా, సిబ్బందికి భోజనం పెట్టలేరా అంటూ ఓ పక్కస్టేషన్ సీఐ సదరు స్టేషన్ అధికారులను మందలించినట్లు చర్చ సాగుతోంది. ఈ స్టేషన్ ఎస్సైని ఇటీవల ఓ హెడ్ కానిస్టేబుల్ 'మా కోసం ఇచ్చిన సొమ్మును పంపిణీ చేయమని' గట్టిగా అడిగినందుకు సమాధానంగా ఈ గొడవ సద్దుమణిగితే మీటింగ్ పెట్టుకొని పంపిణీ చేస్తామని, గోప్యత పాటించమని ఆ అధికారి ప్రాధేయపడినట్లు సమాచారం. ఇక్కడి అధికారులు సిబ్బందిని ఇబ్బంది పెడుతూ తమ బాగు మాత్రమే చూసుకోవడంతో విధుల విషయంలో సమన్వయం కొరవడిందనే ఆరోపణలున్నాయి. అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయం పెరిగేలా పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే శాంతిభద్రతల సమస్య సగం పరిష్కారమయినట్లేననే వాదనలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

# కౌంటింగ్ ప్రక్రియకు సన్నద్ధంగా ఉన్నాం

## - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, మే 23, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లాలో మే 13న నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలు-2024లో భాగంగా ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం కౌంటి ంగ్ ప్రక్రి యకు అన్ని విధాల సన్నద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.అరు ణ్‌బాబు వివరిం చారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నుండి వీడియా కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, పార్లమెంట్, మడకశిర, పెనుకొండ, కదిరి, హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్‌ను హిందూపురంసమీపంలోని బిట్స్ కళాశాల నందు, అలాగే లేపాక్షి మండలంలోని చోళసము ద్రం సమీపంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురకుల పాఠశాల నందు పుట్టపర్తి, ధర్మవరం, హిం దూపురం పార్లమె ంట్‌కు సంబంధించి కౌంటింగ్ నిర్వహిస్తున్నామన్నారు. రాప్తాడు నియోజ కవర్గానికి సంబంధించి అనంతపురంలోని జెఎన్‌టియులో చేపడుతు న్నట్లుతెలిపారు. ప్రతి నియోజకవర్గంకు 14 టేబుళ్ళు ఏర్పాటు చేయడం జరిగిందని, రాప్తాడు నియోజకవర్గంకు సంబందించి 21 రౌండ్లు, మడకశి రకు 19 రౌండ్లు, పుటపర్తికి 18 రౌండ్లు, ధర్మవరం, కదిరి నియోజక వర్గాలకు 21 రౌండ్లుచొప్పున నిర్వహించడం జరుగుతుందన్నారు. హిందూపురం, పెనుకొండ నియోజకవర్గాలకు 19 రౌండ్ల చొప్పునకౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ సిబ్బందికి ఈ నెల 24వ తేది, జూన్ 1వ తేదిన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, 119 మంది మైక్రో అబ్జర్వర్లు,, సిబ్బంది నియమించడం జరుగుతు ందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటూన్నామని, కేంద్ర బలగాలతో పాటు సుమారు 460 మంది సివిల్ పోలీసులు, భద్రతా చర్యలనుపర్య వేక్షిస్తున్నారన్నారు. 160 సిసి కెమెరాలు అమర్చామని, వాటిని మానిటరింగ్ రూమ్‌కు అనుసంధానం చేసి రోజువారీ పర్యవేక్షిస్తున్నామని, ఒక్కొక్క టేబుల్‌కుగాను ఒక సూపర్‌వైజర్, ఒక్కో అసిస్టెంట్, ఒక్కో కౌంటింగ్ అసిస్టెంట్, ఒక్కో మైక్రో అబ్జర్వర్లను నియమించామని, తెలిపారు. పార్లమెంట పరిధిలో పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌ప్రకియ డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించ నున్నామని, దానికిగాను రెండు హాళ్ళను గుర్తించామని, శ్రీసత్యసాయి జిల్లాలో 7 నియోజకవర్గాలలో 1852 పోలింగ్ స్టేషన్లలో 14,03259 మంది ఓటర్లు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారన్నారు. స్థానిక వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోవు, శేషవాహనోత్సవాలు

## - శ్రీదేవి, భూదేవి సమేతుడై ఊరేగిన నారసింహుడు

## - లక్ష్మినరసింహస్వామి వారికి విశేష పూజలు



శ్రీదేవి, భూదేవి సమేతుడై గోవాహనంపై ఊరేగుతున్న నారసింహుడు



శేషవాహనోత్సవం జరుగుతున్న దృశ్యం



శ్రీదేవి భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూ ర్తులకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



లక్ష్మినరసింహ స్వామి మూల విరాట్

ఉరవకొండ, మే 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెన్నహోబి ళం లో జరుగుతున్న శ్రీ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమి గురువారం ఉదయం గోవాహనో త్సవ ం, సాయంత్రం శేషవా హనోత్సవం కన్నుల పండువగా జరిగి ంది. ప్రత్యేకంగా అలంకరించిన శ్రీదే వి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రధాన ఆలయంలో పూజలు నిర్వహించిన అనం తరం మేళతాళాలు మంగళవాయిద్యాల మధ్య కొండ క్రిందకు తీసుకువచ్చి గోవు, శేష వాహనాల్లో కొలువుదీర్చి ప్రధాన ఆలయం చుట్టూ ఉత్సవాలను నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ మొదలు మహాభిషేకం, అలంక రణ, అర్చన, దీక్షాహోమం, ఉత్సవ నిత్య హోమాలు, బలిహరణ మంగళ హారతి కార్యక్రమాలు కొనసా గాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వ హణ అధికారి కె.విజయ్ కుమార్, ఆలయ అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీచార్, గుండుస్వామి, వాసుస్వామి, సత్య నారాయణస్వామి, ఉత్సవ దాతలు సూరా వెంకటచలమయ్యశెట్టి, యం. సుదర్శనం కుటుంబాలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

02ATP23_02ATP23.qxd 23-05-2024 PM 11:03 Page 1



## ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

- రూరల్ సిఐ ఈరన్న



రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న సిఐ

లేపాక్షి, మే 23 ప్రభాతవార్త

ప్రస్తుతం జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌ను దృష్టిలో వుంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ప్రశాంత జీవనం సాగించాలని హిందూపురం రూరల్ సిఐ ఈరన్న సూచించారు. గురువారం సాయంత్రం మండల కేంద్రమైన లేపాక్షిలోని పోలీసుస్టేషన్ ఆవరణలో ఎస్ఐ గోపి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సిఐ ఈరన్న మాట్లాడుతూ జూన్ 4వతేదీ జరుగుతున్న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా 144 సెక్షన్, 30 పోలీసుయాక్ట్ అమలులో వుంటుందన్నారు. ఎవరూ కూడా గుంపులు, గుంపులుగా వుండి ప్రశాంతతకు భంగం కలిగించరాదన్నారు. గెలిచిన పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఎవరూ కూడా విజయోత్సవ ర్యాలీలు, బాణసంచా పేల్చడం వంటి వాటికి అనుమతులు లేవన్నారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా గొడవపడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని వారిపై రౌడీషీట్‌తో పాటు జిల్లా బహిష్కరణ లేదా పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ సందర్భంగా మండలంలో కేంద్ర సాయుధ బలగాలు మొహరింపబడతాయని ఎవరూ కూడా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా లేదా సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే వ్యాఖ్యలు పోస్టు చేయరాదన్నారు. అలా చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల కన్వీనర్లు, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## ఒకపక్క ఐపిఎల్ బెట్టింగ్ ఫీవర్.. మరోపక్క ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్ జోరు

అగళి, మే 23 ప్రభాతవార్త

గత రెండు నెలలుగా ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌లో బెట్టింగ్ జోరు కొనసాగుతోంది, ఇప్పుడు సెమి ఫైనల్ పూర్తి అయి, ఫైనల్ మ్యాచ్‌లకు మరింత జోరుగా యువత బెట్టింగ్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఒక పక్క ఐపిఎల్‌లో ఎప్పుడూ బెట్టింగ్ ఆడేవారు రాష్ట్రంలో దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరగడం ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు పూర్తి అవడం, ఓటర్ల నాడి ఈవిఎంలో నిక్షిప్తమైంది. బెట్టింగ్ దార్లు మాత్రం మ ండలాల వారీగా, పంచాయితీల వారీగా బూత్‌ల వారీగా మెజార్టీ వస్తుందని, తెలుగుదేశం, వైఎస్ఆర్‌సిపి వారు బెట్టింగ్ కడుతుండటంతో పాటు తమ పార్టీ ఎమ్మెల్యే గెలుస్తుందంటే, తమ పార్టీవారు గెలుస్తారని బెట్టింగ్ కడుతున్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకూటమి అధికారంలోకి వస్తుందని ఎ క్కువ మంది బెట్టింగ్ కడుతున్నారు. అదే విధంగా రాష్ట్రంలో మరోసారి వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వస్తుందని బెట్టింగ్ కడుతున్నారు. మొత్తంగా ఒకపక్క ఐపిఎల్, ఇటు ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్ జరుగుతోంది.

## వేరుశనగ పంపిణీ ఎప్పుడు.. గోడౌన్‌కు వేరుశనగ చేరేదెప్పుడు

అగళి, మే 23 ప్రభాతవార్త

రాబోవు ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ శాఖ రైతులకు 40 శాతం సబ్సిడితో వేరుశనక్కాయలను పంపిణీ చేయాలని ఇప్పటికే మండలంలోని 11 ఆర్‌బికె కేంద్రాల ద్వారా రైతుల నుంచి వేరుశనగ అవసరమైన రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నట్లు ఏఓ శేఖర్‌నాయక్ తెలిపారు. వేరుశనగ అవసరమైన రైతులు పట్టాదారు పాసుపుస్తకంతోపాటు ఆధార్, 1బి, ఫోన్ తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు వేరుశనక్కాయలు అగళి మండలంలోని గోడౌన్‌కు చేరలేదు. సదరు విషయమై ఏఓను వివరణ అడగగా రెండు రో జుల్లో వేరుశనగ గోడౌన్‌కు చేరుతుందని వారు తెలిపారు. ఇంకా ఉన్నతాధికారులు వేరుశనగ పంపిణీ తేదిన ఖరారు చేయలేదని, తేది ఖరారు అయిన వెంటనే పత్రికా ముఖంగా సమాచారం తెలియజేస్తామని ఏఓ శేఖర్‌నాయక్ తెలిపారు.

## కౌంటింగ్ దృష్ట్యా.. కేసులున్న వారు బైండోవర్

అగళి, మే 23 ప్రభాతవార్త

జూన్ 4వ తేది ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా ఇప్పటికే కేసులున్న వివిధ పార్టీలకు చెందిన 28 మందిని తహశీల్దారు వెంకటేశ్వరరావు ముందు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు. మండలంలో ఇప్పటికీ 144 సెక్షన్ కొనసాగుతోందని, గ్రామాల్లో ఎన్నికలకు సంబంధించిన విషాలు చర్చించుకోవడం, అల్లర్లు, గొడవలు సృష్టించడం లాంటివి చేయకూడదని ఎస్ఐ తెలిపారు. కౌంటింగ్ ప్రశాంతంగా జరగాలన్న ఉద్ధేశ్యంతోనే ముందస్తుగా కేసులు ఉన్నవారిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.

## కుంటిమద్దిలో కార్డెన్ సెర్చ్

రామగిరి, మే 23 ప్రభాతవార్త

మండలంలోని కుంటిమద్ది గ్రామంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానం ఉన్న ఇళ్లల్లోనూ గడ్డివాములలో, రౌడీ షీటర్ల ఇళ్లల్లో విస్తృతంగా తనిఖీలు చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి



కుంటి మద్దిలో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

## కల్తీ కల్లు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం..

- డిఎస్పీ షేక్ బాజీజాన్ సైదా..
- ధనార్జనే ధ్యేయంగా కృత్రిమ కల్లును తయారు చేస్తున్న పలువురు వ్యాపారులు..
- ప్రాణాంతక మత్తు పదార్థాలతో తయారీ
- పట్టణ కేంద్రాల్లోని దుకాణాలలోనూ ఇంకా జోరుగా దందా
- దుకాణాలు, డిపోలపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువు..




కల్లు దుకాణాల యాజమానులతో చర్చిస్తున్న డిఎస్పీ షేక్ బాజీజాన్ సైదా

మడకశిర టౌన్, మే 23 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో కల్తీ కల్లు విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కొందరు కల్లు వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా స్వచ్ఛమైన కల్లుకు బదులు వివిధ రకాల ప్రాణాంతక మత్తు పదార్థాలను కలుపుతూ కృత్రిమ తయారు చేస్తూ, గ్రామీణ పట్టణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మడకశిర నియోజకవర్గంలో కల్తీ కల్లు వ్యాపారం జోరుగా కొనసాగుతున్నా ఎస్సై అధికారులు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నారే తప్ప కఠిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయం వివిధ మీడియా, దినపత్రికలలో ప్రచురించడంతో గురువారం ఉదయం పట్టణంలోని స్థానిక సర్కిల్ కార్యలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కల్లు దుకాణం యజమానులను పెనుకొండ డిఎస్పి షేక్ బాజీ జాన్ సైదా పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కల్తీ కల్లు విక్రయాలు జరగకుండా కల్లు దుకాణాలలో తనిఖీలు చేస్తున్నాం.. కల్తీ కల్లు తయారు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా కల్లు దుకాణాలను సీజ్ చేస్తున్నామన్నారు. ఇటీవల అనుమతి లేని కల్లు బట్టీలపై దాడులు చేసి అక్కడ కల్లులో కలుపుతున్న మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎవరైనా కల్తీ కల్లు విక్రయాలు జరిపితే మాకు వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిఐ మనోహర్, సిఐ, రాజ్‌కుమార్, కల్లు దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

## భక్తుల కోలాహలం మధ్య పేలుబండ శ్రీరంగనాథస్వామి బ్రహ్మరథోత్సవం



ప్రత్యేక అలంకరణలో శ్రీరంగనాథస్వామి, బ్రహ్మరథోత్సవ దృశ్యం

అమరాపురం, మే 23 ప్రభాతవార్త

మండలంలోని పేలుబండ గ్రామంలో వెలసిన మహిమాన్వితుడు శ్రీరంగనాథస్వామి బ్రహ్మరథోత్సవం భక్తుల కోలాహలం మధ్య గురువారం అంగరంగవైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు తెల్లవారుజామున స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, విశేషపూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే మహిమాన్వితునిగా కొండపైన కొలువైన పేలుబండ శ్రీరంగనాథస్వామి దర్శనం కోసం ఆంధ్ర రాష్ట్రంతో పాటు సమీప కర్ణాటక ప్రాంతంలోని భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. పేలుబండ గ్రామ ప్రజలు, ఆలయ అర్చకులు శ్రీనాథ్‌బట్టర్ సమక్షంలో కొండపై నుండి స్వామివారి ఉత్సవమూర్తిని కొండ కిందకు మేళతాళాల మధ్య తీసుకొచ్చి రంగురంగుల పూలతో అలంకరించిన స్వామివారి బ్రహ్మరథోత్సవంలో ప్రతిష్టాపన చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణుల చేత రథాంగహోమాన్ని నిర్వహించి భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ రథాన్ని లాగారు. అదేవిధంగా భక్తులు మొక్కుబడిగా బెల్లం, అరటిపండ్లు, బొరుగులు రథానికి విసిరి మొక్కులు తీర్చుకున్నారు. కర్ణాటక రాష్ట్రం చింతామణి నుండి వచ్చేసిన కళాకారులు చేపట్టిన నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. సిరా పట్టణంలోని చంద్ర రైస్‌మిల్ యజమానులు కృష్ణయ్య సోదరులు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా బ్రహ్మరథోత్సవం సందర్భంగా పేలుబండ వార్డు మెంబర్ కె.మల్లికార్జున, వెంకటేష్, రమేష్, మంజునాథ్‌ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన దేవాలయాల్లో పేలుబండ శ్రీరంగనాథస్వామి దేవాలయం భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతోంది.

ఎ న్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని ఎవరైనా నిబంధలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించినా చర్యలు తప్పవన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవం



ప్రత్యేక పూజలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీగుండుమల



స్వామి వారికి పట్టువస్త్రాలను అందిస్తున్న గోవర్ధన్‌రెడ్డి

మడకశిర మే 23 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవాన్ని గురువారం అనేక మంది భక్తులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్వామి వారికి ప్రత్యేకంగా పూజలను జరిపించారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శి లాయర్ గోవర్దన్‌రెడ్డి స్వామి వారికి ప్రత్యేకంగా పూజలను నిర్వహించి ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మాజీ శాసనసభ్యులు వైవి.తిమ్మారెడ్డి జ్ఞాపకార్థం రథోత్సవం ఖర్చులను గాను లాయర్ గోవర్దన్‌రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలతో పాటు రూపాయలు 50వేలు విరాళంగా అందించారు. వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప కూడా స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శి వైసి.గోవర్ధన్‌రెడ్డి బ్రహ్మరథోత్సం సందర్భంగా వారి స్వగ ృహంలో అనేక మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మరథోత్సవంలో పట్టణంలోని అనేక మంది భక్తులు పాల్గొని స్వామి వారి బ్రహ్మరథోత్సవాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి రథాన్ని లాగుతున్న భక్తులు

## చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

- ముష్టికోవెలలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు..



గ్రామ సభలో మాట్లాడుతున్న పోలీసులు

చెన్నేకొత్తపల్లి, మే 23 ప్రభాతవార్త

ఎస్పీ ఆదేశాల మేరకు చెన్నేకొత్తపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బంది ఎపిఎస్‌పి వారితో కలిసి మండల పరిధిలోని ముష్టికోవెల గ్రామంలో గురువారం కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామంలో కల ట్రబుల్ మాంగర్స్ ఇళ్లు, 307 కేసులలో ఉన్న వారి ఇళ్లు, పాత లిక్కర్ కేసులలో ఉన్న వారి ఇళ్ల సోదాలు నిర్వహించడం జరిగిందని, అలాగే గ్రామంలో వాహనాల యొక్క రికార్డులు కూడా తనిఖీ చేసి, గ్రామంలో నాలుగు ద్విచక్ర వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలతో ముచ్చటించి రాబోయే రోజుల్లో శాంతి భద్రతలకు ఎటువంటి భంగం కలిగించకూడదని అలాగే అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా బ్రతకాలని మరొక విధంగా చేసినట్లైతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులు




విద్యార్థులకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, మే 23 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి గ్రంథాలయంలో గురువారం నుంచి విద్యార్థిని విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి జి.కృష్ణయ్య తెలియజేశారు. గురువారం విద్యార్థిని విద్యార్థులు 15 మంది హాజరయ్యారని, ఈ సందర్భంగా వారికి కథలు చదివించడం, క థలు చెప్పించడం, చెస్, క్యారమ్ నేర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు యం.గంగారెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు అలాగే పాఠకులు రామలింగారెడ్డి, నారాయణస్వామి, నానిస్వామి పాల్గొన్నారు.

## 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం



- ఎంఈఓ గోపాల్‌నాయక్

ధర్మవరం, మే 23 ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి దేవి ఆదేశాల ప్రకారం ధర్మవరం పట్టణంలో 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నాలుగు పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ గోపాల్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో సంజయ్ నగర్‌లోని బిఎస్ఆర్ మున్సిపల్ బాలుర ఉ న్నత పాఠశాల, బిఎస్ఆర్ బాలికల మున్సిపల్ ఉన్నత పాఠశాల, కోర్ట్ రోడ్డు- ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్త పేటలోని మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతాయన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో 250 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. మొత్తం ఒక్కొక్క పరీక్షా కేంద్రంలో 11 మంది ఇన్విజిలేటర్లను ఒక చీఫ్ సూపరింటెండెంట్‌ను నియమించడం జరిగిందన్నారు. ఈ పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24వ తేది నుంచి జూన్ మూడవ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలను సకాలంలో ఆయా పరీక్ష కేంద్రాలకు పంపించాలని తెలిపారు. విద్యార్థులు అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని తెలిపారు.

## గుత్తికోట నిర్మాణాలు అపూర్వం



కోటలోని నిర్మాణాలను తిలకిస్తున్న దృశ్యం

గుత్తి, మే 23 ప్రభాతవార్త

శతాబ్దాల చరిత్ర కలిగిన గుత్తికోటలోని నిర్మాణాలునశత్రు దుర్భేద్యమని అపూర్వమంటూ రాష్ట్ర హైకోర్టు స్పెషల్ గవర్నమెంట్ ప్లీడర్ కాసా జగన్‌మోహన్‌రెడ్డి కొనియాడారు. హైకోర్టు న్యాయవాది శ్రీధర్‌మూర్తితో కలిసి ఆయన కోటను తిలకించారు. ఈ సందర్భంగా వారికి గుత్తికోట సంరక్షణ సమితి చైర్మన్ విజయభాస్కర్‌చౌదరి, కోట గైడ్ రమేష్‌లు కోటలోని నిర్మాణాల గురించి వివరించారు. గుర్రపుశాల, ఏనుగుశాల, రాణిమహల్, మురారిరావు గద్దె, తదితర కట్టడాలను వారు తిలకించారు. ఈ కార్యక్రమంలో రఘురాం, నజీర్, అమృత్‌బాబు, ఆంజనేయులు, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క స్వైరవిహారం - 8 మందికి గాయాలు

గుత్తి, మే 23 ప్రభాతవార్త



పిచ్చికుక్క దాడిలో గాయపడిన బాధితుడు

గుత్తి పట్టణంలోని కాయగూరల మార్కెట్ సమీపంలో పిచ్చికుక్క స్వైరవిహారం చేసి 8 మందిని తీవ్రంగా గాయపరిచింది. ఆరుబయట నిద్రిస్తున్న వారిపై కుక్క దాడి చేసి కరవడంతో యువకులు అడ్డుకునేందుకు యత్నించారు. వారిని కూడా గాయపరిచింది. గాయపడిన వెంకటరాముడు, నారమ్మ, పవన్, ఇర్ఫాన్, బాషతో పాటు పలువురు గాయాలపాలయ్యారు. వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. యువకులు దాడి చేసి పిచ్చికుక్కను చంపివేశారు. కాగా మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నేటి నుంచి వేరుశనగ విత్తన పంపిణీ

కంబదూరు, మే 23 ప్రభాతవార్త

నేటి నుంచి కంబదూరు మండలంలో వేరుశనగ విత్తన పంపిణీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి జాఫర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కె6, కదిరి లేపాక్షి, టిసిజిఎస్ రకాల విత్తనాలు అందుబబాటులో ఉన్నాయని చెప్పారు. ఒక్కో బస్తారూ.1710లు చొప్పున ఒక రైతుకు విస్తీర్ణం బట్టి మూడు సంచులు కేటాయించడం జరిగిందన్నారు. కావున వేరుశనగ విత్తనం కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డుతో రైతు భరోసా సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

## కర్ణాటకలో భారీ వర్షాలు.... బిటిపి రిజర్వాయరుకు చేరుతున్న నీరు...



బిటిపి ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీరు...

రాయదుర్గం, మే 23 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని గుమ్మఘట్ట మండలంలోని ఉన్న బైరవాణితిప్ప రిజర్వాయరుకు కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వేదావతి హగరి నదిలో వరద ప్రవాహం పెరిగి నీరు చేరుతోంది. రిజర్వాయర్ నీటి మట్టం బుధవారం సాయంత్రంకు 1640.8అడుగులకు చేరింది. వరదలకు ముందు రిజర్వాయర్లో 1635అడుగుల డెడ్‌స్టోరేజ్ ఉండగా వరదనీరు చేరడంతో 5.8అడుగుల మేర నీటి మట్టం పెరిగింది. కర్ణాటక రాష్ట్రంలోని హిరియూరు, శిర తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో వరద నీరు అంతా బైరవాణితిప్ప ప్రాజెక్టుకు చేరుకోంది.

## శేష వాహనంపై వెంకటరమణుడు.....



శేష వాహనంలో ఊరేగుతున్న శ్రీనివాసుడు

రాయదుర్గం, మే 22 ప్రభాతవార్త:

పట్టణంలోని కోటలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం వెంకటరమణుడు శ్రీదేవి భూదేవి సమేతంగా శేష వాహనంపై దుర్గం ప్రధాన రహదారుల్లో ఊరేగాడు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయాన్నే స్వామి వారికి అర్చకులు సుప్రభాతసేవ, గంగపూజ, పంచామృతాబిషేకం, పుష్పఅలంకరణ, వస్త్ర అలంకరణ, నైవేద్యం, మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు తదితర పూజలు చేపట్టారు. సాయంకాలం 6గంటలకు స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన శేష వాహనంపై స్వామివారి మూలవిరాట్‌ను ఉంచి ఆలయం నుండి తేరుబజార్ మీదుగా వినాయకసర్కిల్, పాతబస్టాండ్, లక్ష్మీబజార్, ఆర్‌అండ్‌బి అథితిగృహం వరకు స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం కుర్నిశెట్టిశాలీయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మెచ్చిరిలో కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్...

ఐదు ద్విచక్ర వాహనాలు స్వాదీనం...



కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

రాయదుర్గం రూరల్, మే 23 ప్రభాతవార్త:

మండల పరిధిలోని మెచ్చిరి గ్రామంలో గురువారం పోలీసులు కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఐపిఎస్ ఆదేశాల మేరకు సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు రౌడీషీటర్లు, పాత కేసుల్లోని నింధితుల ఇళ్లల్లో క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు. అంతేకాకుండా పశువుల పాకలు, వామిదొడ్లు తదితర ప్రదేశాలను జల్లెడపట్టారు. రికార్డులు లేని ఐదు ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నారు. అనంతరం గ్రామంలోని ప్రధాన రహదారులు మరియు కాలనీలలో పోలీసులు కవాదు చేపట్టారు. అలాగే గ్రామంలో గ్రామసభ నిర్వహించి సీఐ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగు రోజున కానీ, ఆ తర్వాత కానీ గొడవలు, అల్లర్లకు దిగితే చట్టం గట్టిగా పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాళ్, కణేకల్లు ఎస్సైలు, రాయదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి నాయకుడు మృతి



మృతి చెందిన హనుమంతరాయుడుకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, మే 23 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామానికి చెందిన బి.హనుమంతరాయుడు(60) ఉదయాన్నే తోటకు వెళ్తూ ఉండగా తోటలో రాయి తగిలి కిందికి పడిపోవడంతో గుండె పో టు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడని, కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారని, ప్రభుత్వ వైద్యాధికారులు తెలిపారు. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు.

## సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తగా ఉండండి



టీకాలు వేస్తున్న వెటర్నరీ డాక్టర్ రమేష్

బెలుగుప్ప, మే 23 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని ఎలగలవంక, ఎలగలవంక తాండాలో గొర్రెల కాపర్లకు సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తగా ఉండాలని వెటర్నరీ డాక్టర్ పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ మాట్లాడుతూ.. తొలకరి వర్షాలు రావడం వల్ల భూముల్లో పెరిగిన నాచు మొక్కలు తినడం వల్ల చిటుకు వ్యాధి సంభవిస్తుందని దానిని అరికట్టడానికి రైతు భరోసా కేంద్రాలలో, బెలుగుప్ప పశువైద్య శాలలో టీకాలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ ఈ వ్యాధి సంక్రమించినప్పుడు అందుబాటులో ఉంటానని ముందస్తుగా ఈ గొర్రెలకు టీకాలకు వేయించుకోవాలని తెలిపారు.

# తుఫాను విపత్తు సమన్వయంలో ఆస్థి, ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు

-సమన్వయ సమావేశంలో తహశీల్దార్, ఎంపీడీఓ, ఏవో



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీనివాసులు

ఉరవకొండ, మే 23 ప్రభాతవార్త

తుఫాను విపత్కర పరిస్థితుల్లో సమన్వయంతో పనిచేసి ఆస్థి, ప్రాణ నష్టంను నివారించడానికి చర్యలు చేపట్టాల్సిన అవసరముందని మండల తహశీల్దార్ శ్రీనివాసులు, ఇంచార్జ్ ఎంపీడీఓ చంద్రమౌళి, మండల వ్యవసాయాధికారి శుభకర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తుఫాను విపత్తు నిర్వహణపై గ్రామ సచివాలయాల సిబ్బందితో వివిధ శాఖల మండలస్థాయి అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణ, గ్రామాల్లో ఎక్కడైనా పాఠశాలల ఆవరణంలో కూలిపోవడానికి సిద్ధంగా ఏవైనా చెట్లు, విద్యుత్ స్తంభాలు ఉంటే వాటిని గుర్తించి వెంటనే రెవిన్యూ శాఖకు తెలియజేయాలన్నారు. ఇంచార్జ్ ఎంపీడీఓ చంద్రమౌళి మాట్లాడుతూ పంచాయతీల్లో పారిశుద్ధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని, సీజినల్, అంటు వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారి శుభకర్ మాట్లాడుతూ ఖరీఫ్ పంట కాలంలో పంటల సాగు ఇంకా మోదలు కాలేదని అయితే ఎక్కడైనా ముందస్తు పంటలు సాగుచేసి ఉంటే వాటిని గుర్తించి రైతులకు పంటనష్టం జరుగకుండా తగన సూచనలు అందించాలన్నారు. ఈ సమావేశంలో హార్టికల్చర్, వెటర్నరీ, మైనర్ ఇరిగేషన్ అధికారులు, వీఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో తాగునీరు,పారిశద్ధ్యంపై సమీక్షా సమావేశం

బ్రహ్మసముద్రం, మే 23 ప్రభాతవార్త,



మాట్లాడుతున్న ఈఓపిఆర్డి వెంకట్‌నాయుడు

మండంలోని ఎంపిడీఓ కార్యాలయంలో ఈఓపిఆర్డి వెంకట్‌నాయుడు పంఛాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాలలో తాగునీరు పారిశుధ్యం తదితర వివరాలను అడిగి తెలుసుకొన్నారు.ప్రతి ఒక్కరూ గ్రామాలలో సమస్యలపై ప్రత్యేకదృష్టి సారించి సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు.

## విఆర్ఓలు,సర్వేయర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించిన తహశీల్దార్ ఈశ్వరయ్య

బ్రహ్మసముద్రం, మే 23 ప్రభాతవార్త,



విఆర్ఓలు,సర్వేయర్‌లతో సమీక్షా సమావేశం దృశ్యం

మండంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఈశ్వరయ్య విఆర్ఓలు, సర్వేయర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓలు సర్వేయర్లకువిధులలో చేయాల్సిన పనులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు.ప్రతి ఒక్కరు రికార్డులను సరిగా పరిశీలించి రికార్డులను మైన్‌టెన్ చేయాలని సూచించారు.అనంతరం డీటి కృష్ణా మాట్లాడుతూ గ్రామఫటాలను కర్నాటకా బౌండ్రీలను స్కెచ్‌తీసి వాటిని సరిచూసుకోవాలని ప్రతిఒక్కటి రికార్డు మూలకంగా చేయాలని సూచించారు.

## కోవెలగుట్టపల్లి వాసికి అరుదైన గౌరవం

- సిఎన్ఏ లో దేశంలో మొదటి ర్యాంకు- పశ్చిమ బెంగాల్ గవ



గోల్డ్ మెడల్స్‌తో ప్రశంస పత్రాలతో తల్లిదండ్రులతో శ్రీకాంత్

పుట్టపర్తి టౌన్ మే 23 ప్రభాతవార్త

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కోవెలగుట్టపల్లికి చెందిన మండ్లి శ్రీకాంత్ కు మార్ యాదవ్ అనే విద్యార్థి దేశంలోనే సిఎన్ఏ లో మొ దటి ర్యాంకు సాధించి 9 గోల్డ్ మెడల్స్ ఒక ప్లాటి నంతో పాటు నగదు బహుమతి పురస్కారాన్ని ప్రశంస పత్రాల తతో సత్కరించారు.2023 పరీక్షలలో ఆ విద్యార్థి దేశంలోనే మొదటి ర్యాంక్ సాధించిన వారిలో శ్రీకాంత్ కూడా ఉన్నారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన మండ్లి కేశవ నాగేంద్రమ్మ దంలతులకు జన్మించిన శ్రీకాంత్ పుట్టపర్తి జిల్లాకే మంచి పేరు తీసుకొచ్చాడు ఈ సందర్బంగా ఆ విద్యార్థి మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా కష్టపడి చదినందకు గోల్డ్ మెడల్స్‌తో సత్నరించడం సంతోషంగా ఉందన్నారు.కాగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రత్యేక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించడం ఆనవాయితీగా వస్తోంది.విద్యార్థులను మరింత ప్రోత్సాహం అందించడానికి ఆ ప్రభుత్వ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది.ఆ విద్యార్థికి దక్కిన అరుదైన గౌరవాన్ని పలువురు స్వాగతిస్తూ అభినందించారు.

## వ్యాక్సినేషన్ వలన టిడి ని అరికట్టవచ్చు.



వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాదికారి మంజులవాణి.

పుట్టపర్తి రూరల్ మే 23 ప్రభాతవార్త

60సంవత్సరాల పైబడిన వారికి అడల్ట్ డిసిజి వ్యాక్సినేషన్ వేయడం వలన నూరు శాతం టిబిని అరికట్టవచ్చునని శ్రీసత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మంజులవాణి పేర్కొన్నారు.ఆమె గురువారం పుట్టపర్తి మండల పరిధిలోని వెంగళ్ళమ్మచెరువు,కంబాలపర్తి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలను పరిశీలించారు.

ఈ సందర్బంగా కేంద్రాలో రికార్డును,వాక్సిన్ గదిని,కాన్పుల గది,వార్డులను పరిశీలించారు.ముఖ్యంగా ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్న ఆడాల్ట్ బిసిజి వాక్సినేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె సూచించారు.18 సంవత్సరాల లోపు ఉన్న వారికి ఈ వ్యాక్సిన్ వేయకూడదని దీనివలన క్షయ వ్యాధి రాదని గడిచిన ఐదు సంవత్సరాలలో టిబి వచ్చి తగ్గిపోయిన వాళ్లు 30 ఏండ్ల నిండిన వాళ్లు బిఎంఐ శరీర ద్రవ్యరాశి సూచిక లేక ఎత్తుకు తగిన బరువు 18 కన్నా తక్కువ ఉన్నవారు.టిబి రోగులతో సన్నిహిత సంబంధం కలిగి వారు,తప్పనిసరిగా ఆ వ్యాక్సిన్ వేసుకోవాలని సూచించారు.ఈ సందర్బంగా ఆమె వెంట డిఐఓ నాగరాజునాయక్,డిఎఎల్‌టి తిప్పయ్య,వెంగళమ ్మచెరువు.కండాలపర్తి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివి పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పుట్టపర్తి రూరల్ మే 23 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కస్తూరి బాగాంధీ పాఠశాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి ఒక ప్రకటనలో తెలిపారు.సమగ్ర శిక్ష అదనపు సంచాలకుల ఆదేశాల మేరకు 2024-25 విద్యాసంవత్సరానికి గాను 11వ తరగతి ప్రవేశం నిర్వహించుటకు జిల్లాలోని నల్లచెరువు,గాండ్లపెంట,కనగానపల్లి,కేజిబివి పాఠశాలల్లో ఎంఈసి,ఎంపిసి,బైపిసి,గ్రూపుల యందు ప్రవేశమునకు దరఖాస్తు చేసుకోవాలని ఆదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు గ్రూపులలో మార్పులు చేర్పులకు అవకాశం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.ఆసక్తి కలిగిన బాలికలు ఈ నెల 29లోపు దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9100599960,జిల్లా విద్యాశాఖ అధికారి ని మరియు సమగ్రశిక్ష అదనపు అధికారి ని మరియు సమగ్రశిక్ష అదనపు సంచాలకులను సంప్రదించాలని తెలిపారు.

## గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా జీవించండి - జిల్లా ఎస్పి మాధవరెడ్డి



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు.

పుట్టపర్తి రూరల్ మే 23 ప్రభాతవార్త

జిల్లా ప్రజలు యువత,ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతమైన వాతావంణంలో జివితం గడపాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి మాధవరెడ్డి పిలుపునిచ్చారు.జిల్లా వ్యాప్తంగా ఎన్నికల జరిగినా నాగినుండి అక్కడక్కడ చెదురు ముదురు సంఘటనలు మినహ ప్రశాంత వాతావరణమే ఉందని ఎన్నికల ఫలితాలు వెలువడే సమయంలో కూడా ఎలాంటి గొడలకు వెళ్లకుండా ప్రశాంతంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ సందర్బంగా జిల్లాలో ని పలు గ్రామల్లో గురువారం పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు.అన్ని సబ్‌డివిజన్ల పరిధిలోని పలు సయస్యాత్మక గ్రామాలు,కాలీలలో తనిఖీలు కౌంటింగ్ ప్రక్రియను దృష్టిలో ఉంచుకొని గ్రామల్లో కట్టుదిట్టమైప భద్రత చర్యలు చేపట్టారు.జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్‌లోని రౌడీషీటర్ల,పాత కేసుల్లో నిందితులు ట్రబుల్ మాంగర్స్ తనుమానితుల ఇళ్లల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు.పోలీసులు జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ల తనిఖీలు నిర్వహించారు.సిఐలు ఎస్సైల ఆధ్వర్యంలో రౌడీషీటర్లు మరియు కర్నాటక మద్యం,నాటు సారా,గుట్కా నియంత్రణ కోసం పాత కేసుల్లోని నిందితుల ఇళ్ళల్లో మరియు పశువుల పాకలు,గడ్డివాము ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానితుల వివరాలను లోతుగా చెక్ చేశారు.ఆయా గ్రామల్లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా ఆర్‌సిలేని మోటర్ బైక్‌లను స్వాధీనం చేసుకోవడంతో పాటు పరిగి మండలంలోని బీజుగానిపల్లి గ్రామంలో ఆరు ద్విచక్ర వాహనాలతో2,వేట కొడల్లను సిజ్ చేవారు.అనంతరం గ్రామసభలు నిర్వహించి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మరియు ఆ తర్వాత ప్రవాంతంగా జీవించాలని సూచనలు చేశారు. అల్లర్లకు ప్రేరేపించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా ప్రజలు ప్రశాంతంగా ఉండాని ఎస్పి సూచించారు.

## డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఈ నెల 25న సమీక్ష

పుట్టపర్తి, మే 23, ప్రభాతవార్త

ఎపిపిఎస్‌సి ఆధ్వర్యంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఇన్ ఎపి ఎడ్యుకేషనల్ సర్వీసెస్, ఉద్యోగాలకు ఈ నెల 25 వ తేదిన పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు 100 మంది అభ్యర్థులు ఎపిపిఎస్‌సి పరీక్షకు హాజరు కానున్నారని జిల్లా రెవెన్యూ అధికారి పి.కొండయ్య తెలిపారు. ఉదయం 09:00 గంటల నుండి 11:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, ఉదయం 07:30 గంటల నుండి 08:30 గంటల లోపు అభ్యర్థులకు అనుమతి ఉంటుంది, అటు పిమ్మట పరీక్షా కేంద్రంలోకి అనుమతించమన్నారు. కావున పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## అక్రమంగా నిలువ ఉంచిన టపాసులు సీజ్

పుట్టపర్తి, మే 23, ప్రభాతవార్త

పుట్టపర్తి నగర పంచాయతి పరిధిలోని ఎనుములపల్లి గ్రామంలో గోవర్ధన్ రెడ్డి అనే వ్యక్తికి చెందిన వ్యవసాయ గోదాములో ఎటువంటి అనుమతి లేకుండా నిలువ ఉంచిన రూ.45 వేలు విలువ చేసే టపాసులను గురువారం సీజ్ చేసినట్లు సిఐ కొండారెడ్డి తెలియజేశారు. జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాల్లో విస్తృత తనిఖీలు చేస్తుండగా, రాబడిన సమాచారం మేరకు శిల్పారామం వెనుక భాగంలో ఉన్న వ్యవసాయ గోదాములో గోవర్ధన్ రెడ్డి అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినట్లు తెలియడంతో వాటిని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ఎస్పి ఆదేశాల మేరకు అనుమానాస్పద గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగుతోదని, ఎన్నికల నిబంధనల మేరకు ఎవరూ కూడా టపాసులు, కానీ, పెట్రోల్, డీజల్ నిలువ ఉంచుకోవడం చట్టరిత్యానేరమన్నారు. అలా ఎవరైనా అక్రమంగా వీటిని కలిగి ఉంటే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కేసులు నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు.

## ఘనంగా సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవం

కొత్తచెరువు, మే 23, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులో కొలువైఉన్న సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. గురువారం ఆలయ ధర్మకర్తలు కందికేర వంశస్తుల సహకారంతో శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవ కార్యక్రమాన్ని అశేషజనసందోహంమధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. హరహర మహాదేవ శంభోశంకర అంటూ భక్తాదులు రథాన్ని లాగి అనంతరం మడుగు తేరును యథాస్థానంకు లాగారు. ఆనవాయితిగా వస్తున్న కందికర వంశస్తులైన కె.సి.మనోహర్, కెసి నటరాజ్, నాగేంద్ర ప్రసాద్, కందికేర సంగప్ప కుటుంబ సభ్యుల నుండి శివపార్వతుల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో మేళతాళాల నడుమసంగమేశ్వర ఆలయంకు తీసుకువచ్చారు. అనంతరం ఆలయంలో శివపార్వతులకు పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేపబడిన రథంలో శివపార వ్వతుల విగ్రహాలను ఉంచి రథోత్సవ కార్యక్రమం నిర్వహించి అశేష భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా పోలీసు సిబ్బంది గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు.

# కలెక్టర్‌గారు..ఉరవకొండ ప్రజల తాగునీటి కష్టాలను గుర్తించండి..!

-ఉరవకొండలో పూర్తిగా స్తంభించిన తాగునీటి సరఫరా

-అడుగంటిపోయిన నింబగల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు

-శ్రీరామిరెడ్డి కార్మికుల సమ్మెతో పీఏబీఆర్ నుంచి రాని నీరు

-ఎవరికీ పట్టని ఉరవకొండ ప్రజల తాగునీటి అవస్థలు



నింబగలులో పూర్తిగా అడుగంటిన పెద్ద సమ్మర్ స్టోరేజీ ట్యాంకు



ట్యాంకులో అక్కడక్కడా నిలిచిన నీటిని మోటార్లు పెట్టి తోడుతున్న సిబ్బంది

ఉరవకొండ, మే 23 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణానికి తాగునీటి సరఫరా పూర్తిగా స్తంభించిపోయింది. మండల పరిధిలోని నింబగల్లువద్ద గల సీపీడబ్ల్యూ స్కీమ్ సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీరు పూర్తిగా అడుగంటిపోగా, పీఏబీఆర్ నుంచి సరఫరా కావాల్సిన నీరు శ్రీరామిరెడ్డి తాగునీటి కార్మికుల సమ్మె కారణంగా సరఫరా నిలిచిపోవడంతో పరిస్థితి దయనీయంగా మారింది. ఉరవకొండ పట్టణంలో దాదాపు 50వేల మంది వరకు జనాభా ఉండగా ఇప్పుడు కనీసం నెల రోజులకు ఒకసారి కూడా తాగునీటి సరఫరా జరుగక ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. అయితే ప్రజల ఇబ్బందులను తొలగించడంపై పాలకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు కట్టుదిట్టమైన ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి మా కష్టాలు దూరం చేయడానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే...

ఉరవకొండ పట్టణానికి ఇదివరకు రోజు విడిచి రోజు నీటి సరఫరా జరిగేది. అది కాలక్రమేనే మూడు నాలుగు రోజులకు ఒకసారి ఆపై వారానికి ఒకసారి సరఫరా జరుగుతూ వచ్చింది. అయితే గత ఏడాది వర్షాలు తక్కువగా కురవడం, తుంగభ ద్ర జలాశయం నుండి జిల్లాకు రావాల్సిన వాటా కంటే నీరు తక్కువగా రావడం, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తిగా నింపుకోకపోవడం, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించడంతో దాదాపు 6 నెలల కాలంగా పక్షం రోజులకు ఒకసారి అది కూడా ఒక క్రమపద్ధతి లేకుండా పట్టణానికి నీటి సరఫరా కొనసాగుతూ వచ్చింది. అయితే గడిచిన దాదాపు రెండు నెలల కాలంగా నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్‌లోని మూడు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు అడుగంటిపోతూ వచ్చాయి. నెల రోజులుగా కేవలం బండ్ల ట్యాంకులో మాత్రమే అక్కడక్కడ నీరు నిలబడి ఉండగా ఆ నీటితోపాటు పీఏబీఆర్ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం నుంచి వచ్చే నీటిని కలిపి 20 నుంచి 30 రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తూ వచ్చారు. అయితే శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు ఈనెల 18వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్లడంతో డ్యాం నుండి నీటి పంపింగ్ స్తంభించింది. నింబగల్లు నుంచి గంట రెండు గంటలపాటు జరిగే పంపింగ్ ద్వారా వచ్చే నీరు ఏమూలకు చాలడంలేదు. దీంతో పరిస్థితి దయనీయంగా మారింది.

### హెచ్ఎల్‌సీకు నీరు వచ్చేంత వరకు తప్పని అవస్థలు:

జూన్, జూలైలో వర్షాలు కురిసి కర్నాటకలోని ఆంధ్రప్రదేశ్-కర్నాటక ఉమ్మడి ప్రాజెక్టు తుంగభద్ర జలాశయంలోకి నీరుచేరి హెచ్ఎల్‌సీకు నీటి విడుదల జరిగి ఆ నీటిని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి నింపుకునేంత వరకు కూడా ఉరవకొండ ప్రజలకు ఈ తాగునీటి కష్టాలు తప్పవని స్పష్టమవుతోంది. ఈ ఏడాదైనా ఎగువన సంవృద్ధిగా వర్షాలు కురిసి తుంభద్ర జలాశయం పూర్తిగా నిండితే ఉరవకొండతోపాటు పీఏబీఆర్‌పై ఆధారపడి నడిచే జిల్లాలోని వివిధ తాగునీటి పథకాలు సజావుగా నడుస్తాయని గత ఏడాది తరహాలో తక్కువ వర్షపాత ం నమోదైతే ఈ ఏడాది కష్టాలు తప్పవని తెలుస్తోంది.

### ట్యాంకర్లతో తాగునీటి సరఫరా ఇంకెప్పుడో:

ఉరవకొండలో ట్యాంకర్లతో తాగునీటి సరఫరా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఇంకెపుడు మోదలు పెడతారో తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. వేసవి ప్రారంభంలోనే తాగునీటి ఇబ్బందులున్న పట్టణాలు, గ్రామాల్లో ట్యాంకర్లతో ప్రజలకు తాగునీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ దాదాపు 4 నెలలు ముందుగానే ఆదేశాలు జారీ చేయగా ఉరవకొండలో ఇప్పటికీ ఆ ప్రక్రియ మోదలు కాకపోవడం విశేషంగా చెప్పాలి. ఈనెల 15న జరిగిన మండల సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మాట్లాడుతూ ట్యాంకర్లతో నీటి సరఫరాకై పంపిన ప్రతిపాదనలు ఆమోదం పొందాయని రెండు మూడు రోజుల్లో నీటి సరఫరా ప్రారంభిస్తామని ప్రకటించారు. అయితే సమావేశం జరిగి 10 రోజులు కావస్తున్నా సరఫరా మాత్రం ప్రారంభం కాకపోవడం విశేషంగా చెప్పాలి.

## మరమ్మతులు చేసిన రథంతో రథోత్సవం నిర్వహణకు గ్రీన్ సిగ్నల్

-ఆర్‌అండ్‌బీ అధికారులు ఫిట్నెస్ సర్టిఫికేట్ జారీ చేశారన్న ఈఓ

ఉరవకొండ, మే 23 ప్రభాతవార్త



మరమ్మతులు చేసి లాగడానికి సిద్ధం చేసిన లక్ష్మినరసింహస్వామి రథం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో జరుగుతున్న లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 28న మరమ్మతులు చేసిన పాత రథంతోనే బ్రహ్మ రథోత్సవం నిర్వహించడానికి గ్రీన్ సిగ్నల్ లభించిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. ఈనెల 21న రథానికి ట్రయల్ రన్ నిర్వహించగా విజయవంతం కాగా 22న ఆర్‌అండ్‌బీ ఏఈ కావ్య రథాన్ని పరిశీలించారు. ఈ క్రమంలోనే ఆమె రథానికి ఫిట్నెస్ సర్టిఫికేట్ జారీ చేస్తూ పలు సూచనలు చేశారని దీంతో రథోత్సవ నిర్వహణకు మార్గం సుగుమమైందన్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు ఫిట్నెస్ సర్టిఫికేట్ జారీ చేయడం వల్ల 28న రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## షేక్షానుపల్లి పంచాయతీ నిధులతో పెన్నహోబిళ క్షేత్రంలో బోరు ఏర్పాటు



బోరు ఏర్పాటును పరిశీలిస్తున్న ఆలయ ఈఓ కె.విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర తదితరులు

ఉరవకొండ, మే 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని లక్ష్మినరసింహస్వామి కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో గురువారం షేక్షానుపల్లి గ్రామ పంచాయతీ నిధులతో ఆలయానికి వచ్చే భక్తుల తాగునీటి సౌకర్యార్థం బోరును వేయించడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. అన్నదాన సత్రానికి పక్కన బోరు వేయగా 150 అడుగులలో 2.5 ఇంచుల మేర నీరు పడిందన్నారు. ఇకపై ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి తాగునీటి సమస్య ఉండదన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ లింగన్న, కార్యదర్శి రాఘవేంద్రకు ఈఓ కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులపై ఎలుగుబంటి దాడి

శెట్టూరు, మే 23 ప్రభాతవార్త

శెట్టూరు మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన రైతు గొల్ల హనుమంత రాయుడు ఉదయం తన వ్యవసాయ పొలంలో చింత చిగురు కోసం వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఎదురుపడ్డ ఎలుగబంటిని చూసి రైతు భయాందోళనతో గట్టిగా కేకలు వేసి పక్కనే ఉన్న చెట్టును ఎక్కిన వెంటనే గాయపరిచిన ఎలుగుబంటి, పక్కనే ఉన్న కుక్కలు ఒక్కసారిగా ఎలుగుబండిపై దాడి చేయడంతో పరారైన ఎలుగుబంటి, విషయం తెలుసుకున్న గ్రామసుస్తలు ఘటన స్థలానికి చేరుకుని రైతును హుటాహుటిన కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వన్యమృగాలు గ్రామాల్లో సంచరిస్తున్నాయంటూ పలుమార్లు అటవీశాఖ అధికారులకు చెప్పిన వారి నుంచి ఎటువంటి స్పందన లేదని, ఒంటరిగా వ్యవసాయ పనులకు వెళ్లాలంటే భయంగా ఉందంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కృషి, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదు..!

-వేసవి వికాసం ముగింపు కార్యక్రమంలో వక్తలు

-శిక్షణలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు



శిక్షణలో ప్రతిభ కనబర్చి ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థుల దృశ్యం



ఉచిత సేవలందించిన ఉపాధ్యాయులను సత్కరించిన దృశ్యం

ఉరవకొండ, మే 23 ప్రభాతవార్త

కృషి, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదని విద్యార్థులు ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని జీవితంలో రాణించడానికి ప్రయత్నించాలని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప, నిస్వార్థ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు దివాకర్, ప్రజాపిత బ్రహ్మకుమారి సంచాలకులు పుష్ప అక్క, షిర్డిసాయి సేవా సమితి అధ్యక్షులు ప్రతాప్, ఆయుర్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి అన్నారు. ఈనెల 1వ తేదీ నుండి మోదలైన వేసవి వికాసం శిక్షణ ముగింపు, ప్రతిభావంతులకు ప్రశంసా పత్రాలు పురస్కారాల ప్రధానోత్సవం గురువారం పట్టణంలోని షిర్డిసాయి బాబా కళ్యాణ మండపంలో నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ ఆధ్వర్యంలో జరుగగా వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 20 అంశాలలో శిక్షణ పొంది వాటిపై నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతోపాటు 21 రోజులు నిస్వార్థంగా సేవలందించిన 18 మంది ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు, పురస్కారాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి సెలవుల్లో శిక్షణ కార్యక్రమాలను అందరి సహకారంతో దిగ్విజయంగా పూర్తీ చేస్తున్నామన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా శిక్షణకు హాజరై అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధించే అంశాలను మననం చేసుకొని రాణిస్తుండటం సంతోషంగా ఉందన్నారు.

## నేటి నుంచి 10వ తరగతి అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షలు

-పరీక్షల కోసం ఉరవకొండలో 7 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

-సప్లిమెంటరీ పరీక్షలకు తొలిసారి 4 ప్రైవేటు పాఠశాలల సెంటర్లు

ఉరవకొండ, మే 23 ప్రభాతవార్త

10వ తరగతి అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24వ తేదీ శుక్రవారం నుండి జూన్ 3వ తేదీ సోమవారం వరకు జరుగుతాయని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు మండల కేంద్రంలో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. పట్టణంలోని ఎస్.కె .ప్రభుత్వ ఉన్నత పాఠశాల (సెంటర్ కోడ్: 65039), జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల (సెంటర్ కోడ్: 65040), జెడ్పీ బాలికోన్నత పాఠశాల (సెంటర్ కోడ్: 65041), వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ (సెంటర్ కోడ్: 65042), ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ (సెంటర్ కోడ్: 65043), మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ (సెంటర్ కోడ్: 65044), ఉషోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ (సెంటర్ కోడ్: 65045)లో పరీక్షలు జరుగనున్నాయి. కాగా ఈ ఏడాది సప్లిమెంటరీ పరీక్షలకు తొలిసారిగా ప్రైవేటు పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాలకు చెందిన 1,900 పైచీలకు విద్యార్థులు ఉరవకొండలోనే పరీక్షలు రాయనుండటంతో అధికారులు ఈ సెంటర్లను కేటాయించినట్లు తెలుస్తోంది.


**పాస్‌పోర్టు పోయినది**

MANIKYAM BASHEER, S/o MANIKYAM ABDUL RAHIMAN SAB.
PASSPORT NUMBER : J7180731

కొత్తచెరువు మండలం, కొత్తచెరువు గ్రామం, దర్గావీధిలో నివాసం ఉంటున్న మాణిక్యం బషీర్, తండ్రి మాణిక్యం అబ్దుల్ రహిమాన్ సాబ్ అనే నేను నా యొక్క పాస్ పోర్టును జిరాక్స్ కొరకు 15వ తేది మే నెల 2024వ సంవత్సరం రోజున తీసుకువెళుతుండగా కొత్తచెరువు గ్రామంలోని బుక్కపట్నం రహదారిలో పోగొట్టుకున్నాను. కావున నా యొక్క పాస్‌పోర్టు ఎవరికైనా దొరికితే నా యొక్క ఫోన్ నెంబర్ 9440566158కు ఫోన్ చేసి చేర్చవలసిందిగా మనవి చేస్తున్నాను.

04ATP23_04ATP23.qxd 23-05-2024 PM 10:57 Page 1



# సమాజానికి వరద హస్తం పంకజమ్మ కథలు

అనంతపురం, మే 23 ప్రభాతవార్త బ్యూరో

శాంతియుతమైన చక్కని సమాజం ఏర్పడాలనే కోరికతో, అనంత రచయిత్రి గండ్లూరి పంకజమ్మ రాసిన కథల సంపుటి వరద హస్తం సమాజ రుగ్మతల నుండి కాపాడే వరద హస్తము లాంటిదని స్థానిక ఉ పాధ్యాయ భవన్‌లో జరిగిన వరద హస్తం క థల సంపుటి పుస్తకావిష్కరణ సభలో పలువురు వక్తలు పేర్కొన్నానరు. ఆవిష్కరణ సభకు అధ్యక్షత వహించిన స్పందన అనంత కవుల వేదిక ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర శాస్త్రి పంకజమ్మ రాసిన కథలు సమాజానికి ఏ మాత్రం హాని చేయని, ఆరోగ్యవంతమైన కథలని పేర్కొన్నారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన సీనియర్ రచయిత్రి జి.నిర్మలారాణి వరద హస్తం లోని కథలన్నీ మంచిని పెంచే చాలా మంచి కథలని తెలియజేశారు. దైనందిన మధ్య తరగతి జీవితంలో మనుషుల తీరుతెన్నులు, సమాజ పోకడలను యథాతథంగా పంకజమ్మ, చిత్రీకరిoచారని విశిష్ట అతిథిగా పాల్గొన్న డా.కోడూరి విష్ణునందన్ అభిప్రాయ పడ్డారు. విశిష్ట అతిథి, ప్రముఖ విమర్శకులు రాజారామ్ మాట్లాడుతూ.. మంచి ఎత్తుగడ, మంచి కొనసాగి ంపు, మంచి ముగింపు, సంజీవ పాత్రలతో నిండిన ఈ కథలకు శజల్ప చాతుర్యం తోడైతే మరింత గొప్ప కథలుగా రాణించేవి అని సూచన ప్రాయంగా తెలియజేశారు. పుస్తకాన్ని సమీక్ష చేసిన జి.యమునారాణి, జి.పేరిందేవి ఈ కథలన్నింటినిండా మహిళా ఔనత్యం చిత్రీకరించబడిందని, రచయిత్రి పంకజమ్మ సమాజం పట్ల బాధ్యతతో కథలు రాశారని తెలియజేశారు. స్పందన అనంత కవుల వేదిక, తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ, మనలో మనం మహిళా వాక్ స్థలి( వాట్సాప్) సమూహ ప్రత్యక్ష వేదిక సంయుక్తంగా నిర్వహించిన ఈ వరద హస్తం పుస్తకావిష్కరణ సభలో డాక్టర్ పి.శ్రీదేవి, టివి.రెడ్డి, అశ్వర్థరెడ్డి, ఎ.ఎ.నాగేంద్ర, శేషాచార్యులు, అమరనాథరెడ్డి, షేక్ నబీ రసూల్, జయసింహ, జెట్టి జయరాం, గోవిందరాజులు, అప్పిరెడ్డి హరినాథరెడ్డి, షరీఫ్, మురళీ, రియాజుద్దీన్ తదితర సాహితీవేత్తలు పాల్గొన్నారు.



గండ్లూరి పంకజమ్మ వరదహస్తం కథల సంపుటిని ఆవిష్కరిసుత్నన సాహితీ వేత్తలు

# అక్రమ పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాల సీజ్

అనంతపురం న్యూటౌన్, మే 23 ప్రభాతవార్త

స్థానిక అనంతపురం జిల్లాలో 2024 -25 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థల విద్యా మాఫియా ప్రారంభించారు. అక్రమంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తూ యూనిఫాంలు విక్రయి స్తున్న ప్రతిభ పాఠశాల వద్ద ఎ స్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు ధర్నా కార్యక్రమం నిర్వహజంచి తదనంతరం జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులకు సమాచారం చేయడం జరిగింది. స్పందించిన డిప్యూటీ డీఈఓ శ్రీనివాసరావు పాఠశాల చేరుకొని పరిశీలన చేసి తదతనంతరం పాఠశాలలో పుస్తకాలు, యూనిఫాంల గదికి తాళం వేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ.. విద్య హక్కు చట్టానికి విరుద్ధంగా విద్యా మాఫియా జిల్లా వ్యాప్తంగా తయారైందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి మంజు, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు భీమేష్ వంశీ సిద్దు తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలను పరిశీలిస్తున్న డివైఈఓ శ్రీనివాసులు



పుస్తకాల గదిని సీజ్ చేస్తున్న డివైఓ

# రహస్యంగా వేలంపాట

## - ఆలయ గదులను కావాల్సిన వాళ్లకు కట్టబెట్టేందుకేనా

## - పేటా వెంకటరమణస్వామి ఆలయ ఈఓ తీరిది

హిందూపురం టౌన్, మే 23 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీపేటా వెంకటరమణస్వామి ఆలయానికి సంబంధించిన రెండు రూములకు గురువారం ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహామూర్తి ఆధ్వర్యంలో రహస్యంగా వేలంపాట నిర్వహించడం పట్టణంలో చర్చనీయాంశమైంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా.. పట్టణంలోని శ్రీపేటా వెంకటరమణస్వామి ఆలయం పక్కన ఉన్న ఒక రూము, ఐదు లాంతర్ల కూడలిలో ఉన్న మరోక రూముకు అద్దె గడువు ముగిసింది. దీంతో బహిరంగ ప్రకటన, పత్రికాప్రకటన ద్వారా ప్రజ లకు తెలియచేసి నిబంధనల ప్రకారం అధికారికంగా వేలంపాట నిర్వహిం చాల్సి వుంది. అయితే నిబంధనలకు విరుద్ధంగా ఆలయ కార్యనిర్వాహ ణాధికారి నరసింహమూర్తి కావాల్సిన వాళ్లకు రూములను కట్టబెట్టేందుకు రహస్యంగా వేలంపాట నిర్వహి స్తున్నట్లు ప్రభాతవార్త దృష్టికి వచ్చింది. వెంటనే ప్రభాతవార్త శ్రీపేటా వెంకటరమణస్వామి ఆలయం వద్దకు వెళ్లి ఆరా తీయగా అసలు నిజాలు బయటకు వచ్చాయి. కార్యనిర్వహ ణాధికారి గదిలో రహస్యంగా ఓ నలుగురిని కూర్చోబెట్టుకుని నిబంధనలకు విరుద్ధంగా వేలం పాట నిర్వహిస్తున్నట్లు ప్రభాతవార్త కంటప డింది. దీంతో ఆలయ కార్యనిర్వహణాధికారిని ప్రభాతవార్త ప్రశ్నించగా అధికారికంగా ప్రకటన లేదా పత్రికాప్రకటన ద్వారా వేలంపాట నిర్వహించాలన్నది నిబంధనలలో లేదని ప్రతి ఆలయంలో ఇలాగే నిర్వహిస్తా మని విడ్డూరంగా సమాధాన మిచ్చాడు. అంతే కాకుండా వేల ంపాటకు సంబంధించి అర్చ కులు, కార్యనిర్వహణా ధికారి ఆలయ కమిటీ, తహ శీల్దార్, మున్సి పల్ కమీషనర్, ఆర్అం డ్‌బి అధికారులు ధృవీకరించిన ధృవీకరణపత్రాన్ని కూడా రహస్యంగా ఉంచు కుని ప్రజలకు తెలియ కుండా వేలంపాట నిర్వహించడంపై ఆలయ కమిటీచై ర్మన్ నవీన్, కమిటీ సభ్యులు రామ్మూర్తి కూడా ఖండి ంచారు. ప్రభాతవార్త ఎంట్రీతో ఎట్టకేలకు చేసేదిలేక కార్యనిర్వ హణాధికారి వేలంను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. తదుపరి బహిరంగ ప్రకటన, పత్రికా ప్రకటన అనం తరం వేలం నిర్వహిస్తామని ఆలయ కార్య నిర్వహణాధికారి ప్రభాతవార్తకు సమాధానం ఇచ్చారు. హిందూ దేవాలయాలకు సంబంధించిన ఆస్తులను వేలంపాట నిర్వహించడం తదితర అంశాల్లో ఇలాంటి అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించి హిందూ దేవాలయాల ప్రతిష్టను దెబ్బ తీస్తున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు కార్యనిర్వహణాధికారి నానా తిప్పలు పడ్డాడు.



వేలం నిర్వహిస్తున్న ఈఓ

## ఘనంగా శ్రీఅన్నమాచార్యుల జయంతి వేడుకలు

తాడిపత్రిఅర్బన్, మే 23 ప్రభాతవార్త

పట్టణంలోని గాంధీకట్ట వద్ద వున్న శ్రీసరస్వతి విద్యామం దిరంలో గురువారం శ్రీఅన్నమా చార్యుల జయంతి వేడుకలను స్నేహభారతి సంగీత శిక్షణాల యం నిర్వాహకులు టి.మహేష్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా శ్రీఅన్నమాచార్యుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శిష్య బృం దంతో అన్నమయ్య కీర్తనలను ఆలపించారు. హాజరైన వారికి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, నాయుడు, నాగంగయ్య, శిష్య బృందం, తదితరులు పాల్గొన్నారు.



అన్నమయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు కౌన్సిలింగ్

తాడిపత్రిరూరల్, మే 23 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ శివారులోని ఆటోనగర్ సమీపంలో వున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించి ఈ నెల 24వతేదీ నుండి కౌన్సిలింగ్ ప్రారంభమవుతుందని కళాశాల ప్రిన్సి పాల్ శైలేంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కళాశాలలో ఈ నెల 27 నుండి ర్యాంకుల వారిగా ధృవపత్రాల పరిశీలన జరుగుతుందన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సుల గురించి, కౌన్సిలింగ్ ప్రక్రియ గురించి అవగాహన కార్యక్రమాన్ని ఈ నెల 24వతేదీ శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ఏర్పాటు చేశామన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.



ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కొనసాగుతున్న సమ్మర్ కార్యక్రమాలు

అనంతపురం న్యూటౌన్, మే 23 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురంలో సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వేసవి శిక్షణ శిభిరం 9వ రోజు కార్యక్రమాలు 8:00 నుంచి 8:30 యోగ, 8:30 గంటల నుంచి 9:00 డ్రాయింగ్, 9 నుంచి 10:00గంటల వరకు కథలు, పద్యాలు చెప్పడం, 10:00 నుంచి 10:10 గంటల వరకు విరామం, 10:10 నుంచి 11:00 పుస్తక పఠనం, 11:00 నుంచి 11:30 డ్యాన్స్ రమేష్ అకాడమీ ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.రమ, సహాయ గ్రంథాలయ అధికారి ఇంతియాజ్ అహ్మద్, కావేరి, ముత్యాలమ్మ, ఉజ్జినేస్వారి తదితరులు పాల్గొన్నారు. 67 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. గురువారం సమ్మర్ క్యాంపులో రిసోర్స్ పర్సన్ ఎం.వెంకటేషప్ప అనిల్ రమేష్, సూర్యనారాయణ మహేష్, అలాగే విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



9వ రోజు కార్యక్రమాలను నిర్వహిస్తున్న దృశ్యం

## ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షునికి పరామర్శ

అనంతపురం న్యూటౌన్, మే 23 ప్రభాతవార్త

గతవారంలో కళ్లు తిరిగి క్రింద పడిపోవడంతో తలకు బలమైన గాయం తగిలి, చేయి వీరగడంతో గుంటూరు లలిత హాసుపత్రిలో చికిత్స పొందు తున్న ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజును గురువారం అనంతపురం జిల్లాకు చెందిన విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మసముద్రం తిప్పేస్వామి, ఎమ్మార్పిఎస్ మహిళా అధ్యక్షురాలు స్వతంత్రకుమారి, నాయకురాలు పద్మ, ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగులకుంట రామాంజినేయులు, ఉపాధ్యక్షులు ఆంజినే యులు, తదితరులు కలిసి పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



జాతీయ అధ్యక్షున్ని పరామర్శిస్తున్న నాయకులు

## మధుకుటుంబానికి అండగా ఉంటాం

కదిరి, మే 23 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ పరిధిలోని దేరిపల్లికి చెందిన మధు గురువారం అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.మగ్బుల్ అహ్మద్ దృష్టికి స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు తీసుకెళ్లారు. ఈ విషయంపై స్పందించిన మగ్బుల్ అహ్మద్, మున్సిపల్ చైర్మన్ పరికి నజిమున్నీసా సాధిక్ ద్వారా రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మధు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఏ సమస్య వచ్చినా తమ దృష్టకి తీసుకురావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్నవైసీపీ నాయకులు

## జూన్ 6వ వరకు జిల్లాలో ఫైర్ క్రాకర్స్‌పై నిషేధం

### - నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు - ఎస్పి శ్రీధర్

నంబులపూలకుంట, మే 23, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు జూన్ 6వతేది వరకు శ్రీసత్యసాయి జిల్లాలో టపాసుల తయారీ, కొనుగోలు, అమ్మకాలు, రవాణా వంటి వాటిపై తాత్కాలిక ంగా నిషేధం విధించినట్లు ఎన్పికుంట ఎస్సై శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికల కౌంటి ంగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు, ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందుస్తు చర్యలో భాగంగా టపాసులపై నిషేధం విధించినట్లు తెలిపారు. ఈ ఉత్తర్వులు ఎవరైనా ఉల్లంఘిస్తే ఐపిసి సెక్షన్ 436 క్రింద కేసు నమోదు కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీధర్ హెచ్చరించారు.

# అసాంఘిక సంఘటనలకు పాల్పడితే ఉక్కుపాదం మోపక తప్పదు

## - ఓట్ల లెక్కింపు అనంతరం ఇరువర్గాలు శాంతియుతంగా మెలగాలి - సిఐ రాజేంద్రనాథ్ యాదవ్

ఓబుళదేవరచెరువు, మే 23, ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు అనంతరం గ్రామాల్లో ఘర్షణలకు దారితీసే అసాంఘిక సంఘటనలకు పాల్పడితే పార్టీలకు అతీతంగా అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఉక్కుపాదం మోపుతామని సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ వెల్లడించారు. గ్రామాల్లో అలజడిలు సృష్టించి గొడవలకు ప్రేరేపిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ఈ సందర్భంలో గురువారం కొండకమర్ల, డబురువారిపల్లి పంచాయితీ మజరా గ్రామాలైన కుసుమవారిపల్లి, దిగువపల్లిలో నల్లమాడ సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బందితో కలిసి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. అనుమానితుల ఇళ్లలో విస్తృతంగా సోదాలు చేపట్టారు. అనంతరం సిఐ మాట్లాడుతూ....ఓట్ల లెక్కింపు ప్రక్రియ అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిషేదం అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సంబరాలు, బాణా సంచా పేల్చడం, మిఠాయిలు పంచి సంబరాలు చేయడం వంటివి పూర్తిగా నిషిద్ధం అన్నారు. మద్యం సేవించి వివాదాలు, ఘర్షణలకు పాల్పడే చట్ట వ్యతిరేక శక్తులపై శాఖాపరమైన చర్యలు తప్ప వన్నారు. అటువంటి వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. జూన్ 4వ తారీఖున ఎవరి ఇళ్లలో వారు ఉండి ఫలితాలను టివిల్లో వీక్షించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఓడిసి ఎస్సై వంశీకృష్ణతో పాటు నల్లమాడ, అమడ గూరు ఎస్సైలు రమేష్‌బాబు, మగ్బుల్‌బాష సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న సిఐ

## శ్రీసాయినాథునికి అభిషేకాలు

యల్లనూరు, మే 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతన ంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఉదయం బాబాకు అభిషేకాలు, అర్చనలు తదితర పూ జా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్న హారతి, కాకడాహారతి తది తర పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహిం చారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్ర సాదాలు పంపిణీ చేశారు.



శ్రీషిరిడిసాయిబాబాకు పూజలు నిర్వహించిన దృశ్యం

## ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు - సిఐ, ఎస్ఐ

పుట్లూరు, మే 23 ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ హేమాద్రి హెచ్చరించారు. గురువారం మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో గ్రామస్తులతో కలిసి గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భ ంగా సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌లో ఏ పార్టీ విజయకేతనం ఎగురవేసినా టపాసులు పేల్చడం, విజయోత్స వర్యాలీలు నిర్వహించడం, గుంపులు గుంపులుగా వుండడం నిషేధమన్నారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడి ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ, ఎస్ఐలు

## 25 మంది బైండోవర్

పుట్లూరు, మే 23 ప్రభాతవార్త

మండలంలోని ఇరుపార్టీలకు చెందిన 25 మందిని గురు వారం బైండోవర్ చేయడం జరిగిందని ఎస్ఐ హేమాద్రి తెలిపారు. జూన్ 4వతేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా మండలంలోని ఇరు పార్టీలకు చెందిన 25 మందిని బైండోవర్ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.



బైండోవర్ చేస్తున్న దృశ్యం

## రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

యాడికి, మే 23 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా వున్న రౌడీషీటర్లకు గురువారం యాడికి సిఐ నాగార్జునరెడ్డి యాడికి పోలీసుస్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. జూన్ 4వతేదీన సార్వత్రిక ఎన్నిలక ఫలితాలను దృష్టిలో ఉంచుకుని మండలం లోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎన్ని కల ఫలితాల రోజు, తరువాత రోజుల్లో గ్రామాల్లో నేరచరిత్ర వున్నటువంటి వ్యక్తులు ఎటువంటి అల్లర్లకు, గొడవలకు పాల్పడకూడని, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరిం చారు. సోషల్ మీడియా ద్వారా రాజకీయ పార్టీల పరంగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని సిఐ పేర్కొన్నారు.



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సిఐ నాగార్జునరెడ్డి

## ఎన్నికల కౌంటింగ్ వరకు 144 సెక్షన్ అమలు - ఎస్ఐ

యల్లనూరు, మే 23 ప్రభాతవార్త

ఎన్నికల అనంతరం తాడిపత్రిలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో కౌంటింగ్ వరకు 144 సెక్షన్ అమలులో వుంటుందని ఎస్ఐ గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 144 సెక్షన్ అమలులో వున్నందున ప్రజలు గుమికూడరాదని, బెట్టింగులకు పాల్పడరాదని హెచ్చరించారు. ప్రసార మాధ్యమాల్లో కవ్వింపు చర్యలు లేదా రెచ్చగొట్టే విధ ంగా పోస్టులు పెట్టే వారిపై, పోస్టులను ఇతర గ్రూపుల్లో షేర్ చేసే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాలు వెలువడే రోజు వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ తెలిపారు.



ఎస్ఐ గిరిబాబు

## తృటిలో తప్పిన పెనుప్రమాదం

ముదిగుబ్బ, మే 23 ప్రభాతవార్త

మండలంలోని మొలకవేముల క్రాస్ ప్రభుత్వాసుపత్రి సమీపంలో గురువారం రెండు కార్లు ఢీ కొన్న సంఘటనలో ఒక బాలునికి స్వల్పగాయాలు కాగా మరో 7 మంది సురక్షితంగా బయటపడ్డారు. పట్నం ఎస్ఐ నరసింహులు తెలిపిన వివరాల మేరకు కదిరి నుండి వస్తున్న కారులో నలుగురు ప్రయాణీకులు వుండగా అదేవిధంగా అనంతపురం వైపు నుండి కదిరికి వెళుతున్న కారులో నలుగురు ప్రయాణీకులు వుండగా రెండు కార్లు ఎదురెదురుగా ప్రమాదవశాత్తు ఢీ కొనడంతో పెను ప్రమాదం తప్పింది. జాతీయ రహదారిపై ఈ సంఘటన జరగడంతో పెద్దఎత్తున శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు వెంటనే రోడ్డుపైకి వచ్చి కారులో వున్న వారిని బయటకు తీశారు. ఒక కారులో వున్న బాలునికి స్వల్పగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కదిరి ఆసుపత్రికి తరలించారు. రెండు కార్లు నుజ్జునుజ్జు అయి రోడ్డుకు అడ్డుగా పడి వుండడంతో సమాచారం తెలుసుకున్న పట్నం ఎస్ఐ నరసింహులు సిబ్బందితో అక్కడికి చేరుకుని జెసిబి సాయంతో రెండు కార్లను రోడ్డు పక్కకు తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, మే 23 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయలచెరువుకు చెం దిన ముప్పవరపు రామ కృష్ణ వర్ధంతిని పురస్కరిం చుకుని ఆయన కుమారుడు ముప్పవరపు మురళీకృష్ణ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తలిపారు. ఈ కార్యక్రమంలో మురళీ కుటుంబసభ్యులు, ఆశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

# ఘనంగా బుద్ధ పౌర్ణమి వేడుకలు



ప్రత్యేక అలంకరణంలో శ్రీకృష్ణుడి మూలవిరాట్



శ్రీకృష్ణుడి భక్తి గీతాలతో ఆలన చేసిన భక్తులు

నల్లచెరువు, మే 23, ప్రభాతవార్త:

బుద్ధ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని గీతామందిరం నందు ఆలయ కమిటీ చైర్మెన్ దాదం శివారెడ్డి ఆధ్వర్యంలో బుద్ధపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి, సురే ష్‌స్వామి ఉదయం శ్రీకృష్ణుడికి ప్రత్యేక అభిషేకాలు, గంధం, కుంకుమ, పన్నీరు, మంగళ స్నానాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించిన ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. స్వామివారి దర్శనానికి నల్లచెరువు నుండే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్ర మం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటేష్, లక్ష్మన్న, వేమనారి, వెంకటయ్య, రామకృష్ణారెడ్డి, ఆంజినేయులు, గంగాధర, రామ్‌జీరావు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం

ఓబుళదేవరచెరువు, మే 23, ప్రభాతవార్త : మండల పరిధిలోని బాబాసాహేబ్‌పల్లికి చెందిన గొర్తిపల్లి వెంకటప్ప కుమారుడైన వీరప్ప అను యువకుడు అదృశ్యం అయినట్లు ప్రభాతవార్తకు తెలిపారు. వీరప్ప గత 17వ తేదీ శుక్రవారం ఇంటి నుండి బయలుదేరి వెళ్లాడన్నారు. ఆ రోజు నుండి నేటి వరకూ అతని అచూకి మాకు తెలియలేదన్నారు. కాగా ఆనాటి నుండి బంధువులు, స్నేహితుల ఇళ్లలో ఇతర పరిచయస్తుల గ్రామాల్లో గాలించినా అచూకీ తెలియలేదని తల్లిదండ్రులు మారక్క, వెంకటప్పలు వాపోయారు. ఎవరికైనా ఇతని సమాచారం తెలిస్తే ఈ క్రింది ఫోన్ నెంబర్ ద్వారా 9705318775 తమకు సమాచారం చేరవేయాలని వారు వెల్లడిచేశారు. యువకుని అదృశ్యంపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిసింది.



వీరప్ప(ఫైల్ ఫోటో)


